**Publication: Andhra Jyoti** **Date: Monday, 24th November, 2014**

**Edition: Bangalore**

# ఇండియా ఫస్ట్ 'హ్యాపీ ఇండియా'

సృజనాత్మక ఆలోచనలతో సమాజంలో మార్పు తీసుకురావాలనే సంకల్పంతో ఉన్న భారత యువతకు చేయూతనిచ్చేందుకు ఇండియా ఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ 'హ్యాపీ ఇండియా' అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. 11-16 మధ్య వయసున్న విద్యార్థుల మదిలో మెరిసిన ఆలోచనలకు రూపమిచ్చేందుకు సిద్ధమవుతోంది. విద్య, ఆరోగ్యం, శక్తి, వనరుల పరిరక్షణ, భద్రత, ఫైనాన్షియల్ ఇంక్లూజన్ వంటి అంశాలపై సృజనాత్మక ఆలోచనలను ఆహ్వానిస్తోంది. ఇండియా ఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ దేశంలోకి ప్రవేశించి ఐదేళ్లు నిండిన సందర్భంగా ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. 15 నగరాల్లోని దాదాపు 500 పాఠశాలల నుంచి 20,000 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఇండియా ఫస్ట్ అంచనా వేస్తోంది. నమోదైన మొత్తం ఐడియాల నుంచి 25 ఉత్తమ ఐడియాలను ఎంపిక చేసి ఒక్కో ప్రాజెక్టుకు 50,000 రూపాయల ఆర్థికసాయం చేయనుంది. హ్యాపీ ఇండియాలో నమోదుకు చివరి తేదీ డిసెంబర్ 8. డిసెంబర్ 10వ తేదీలోపు ఐడియాలు సమర్పించాల్సి ఉంటుంది. డిసెంబర్ 20న పోటీదారులందరూ తమ ఐడియాలను జడ్జిల ఎదుట ప్రదర్శించాలి. 22న ఫలితాలు వెలువడుతాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరి 7వ తేదీన నేషనల్ కాంక్లేవ్ ఉంటుంది. ఇందులో 25 టీములు మీడియా, కార్పొరేట్, ప్రేక్షకులకు ఎదుట తమ ప్రాజెక్టులను ప్రదర్శించాల్సి ఉంటుంది. ఒక్కో టీములో 3-4 విద్యార్థులు ఉండవచ్చు. www.ha ppyindia.indiafirstlife.comకి లాగిన్ అయి పాఠశాలలు హ్యాపీ ఇండియాలో పాల్గొనవచ్చు.

A Joint Venture of Bank of Baroda, Legal & General, Andhra Bank